తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT




సంపుటి: 1 | సంచిక: 82 | పేజీలు: 4 | ఎడిటర్ : బక్క రవీందర్ | ప్రచురణ: హైదరాబాద్ | ఆదివారం 27-10-2024 | వెల: 5/రూ -

## మండలం కోసం ఏకమైన ఉద్యమకారులు, సామాజికవేత్తలు



**ఆత్మకూర్ (ఎస్) మండల అభివృద్ధి సాధన లక్ష్యంగా జేపీసీ ఆవిర్భావం**

**రాజకీయాల్లో మార్పు, మద్యపాన నిషేధం అమలుకు శ్రీకారం**

**మండలంలోని ప్రజలకు విద్య, వైద్యం, న్యాయ సలహాలు అందించేలా కృషి**

**జేపీసీ అధ్యక్షుడిగా భూపతి రాములు ఏకగ్రీవ ఎన్నిక**

సూర్యాపేట **అక్టోబర్ 26:(డైలీ రిపోర్ట్):** సూర్యాపేట జిల్లాలోని ఆత్మకూర్(ఎస్) మండలం అభివృద్ధి, ఆ ప్రాంత ప్రజలకు సరైన విద్య, వైద్యం అందించడమే

2లో



## 39 మంది సస్పెండ్..

**పోలీసు శాఖ ఉత్తర్వులు**

**టీజీఎస్పీ బెటాలియన్లలో నిరసనలను ప్రేరేపించారంటూ పోలీసు శాఖ ఉత్తర్వులు**

**ఆందోళనలకు నేతృత్వం వహించిన,ఇంటర్వ్యూలు ఇచ్చినవారి గుర్తింపు**

**రాజ్యాంగంలోని ఆర్టికల్ 311 ప్రకారం చర్యలకు ఏర్పాట్లు**

2లో



## నవంబరు 26న పార్లమెంటు ప్రత్యేక భేటీ

## ఎన్నికల్లో పోటీ చేయడమే కొత్త.. ప్రజా పోరాటాలు కొత్త కాదు

**ఉప ఎన్నికలో నన్ను గెలిపించండి.. మీ ఆకాంక్షలు పూర్తిగా నెరవేరుస్తా**

**వయనాడ్ ప్రజలకు కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంకా గాంధీ బహిరంగ లేఖ**



# స్కిల్స్ యూనివర్సిటీకి 'మేఘా' రూ.200 కోట్లు



**సీఎస్ఆర్ కింద భవనాలు నిర్మించేందుకు సుముఖత**

**సీఎం రేవంత్‌రెడ్డితో సంస్థ ప్రతినిధుల సంప్రదింపులు**

**ప్రభుత్వంతో ఎంవోయూ**

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' భవనాల నిర్మాణానికి మేఘా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎస్) సంస్థ ముందుకు వచ్చింది. యూనివర్సిటీ భవన సముదాయం నిర్మాణం కోసం సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల నుంచి రూ.200 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచ స్థాయి లో అధునాతన వసతులు ఉండేలా మేఘా సంస్థ యూనివర్సిటీ భవనాలను నిర్మి స్తుంది. ఈ మేర కు శనివారం సీఎం రేవంత్ రెడ్డితో 'మేఘా'ఎండీ కృష్ణారెడ్డితో పాటు సంస్థ ప్రతినిధుల బృందం సచివాలయంలో సంప్రదింపులు జరిపింది. ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్‌యాదవ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. అకడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ భవనాలు నిర్మిస్తామని కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్‌లతో తయారు

2లో



## అధికారులు ఏం చేస్తున్నారు?

**రోడ్డు ప్రాజెక్టులకు అటవీ అనుమతుల్లో జాప్యం తగదు**

**మంత్రులు కోమటిరెడ్డి, కొండా సురేఖ ఆగ్రహం**

హైదరాబాద్: రాష్ట్రంలో రోడ్డు నిర్మాణ ప్రాజెక్టులకు అటవీ అనుమతులివ్వడంలో నిర్లక్ష్యానికి తావు లేదని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ

2లో

## కొడంగల్ నుంచే రేవంత్ పతనం

**కాంగ్రెస్ నేతలు పలువురు బిఆర్ఎస్‌లో చేరిక**

**తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ నేత కెటిఆర్**



2లో

## నా కోసం ఒక్క మేలైనా ఆయన చేశారా?

**కన్న కొడుకే కేసు పెట్టి కోర్టుకు లాగేసరికి...**

**ఇంకా ఎందుకు బతికున్నానా అని రోదిస్తోంది**

**అన్న కోసం పాదయాత్ర చేశా.. సమైక్య ఉద్యమం నడిపా**

**'నీ తర్వాత షర్మిల మేలు కోరేది నేనే' అని నాన్నతో చెప్పాడు**

**నా పిల్లలపై ప్రమాణం చేసి ఇదంతా చెబుతున్నా**

**వైవీ సుబ్బారెడ్డి ప్రమాణం చేయగలరా?: షర్మిల**



2లో

## ప్రతీకారం ప్రజ్వరిల్లింది

**ఇరాన్‌పై 100 విమానాలతో విరుచుకుపడ్డ ఇజ్రాయెల్**

**క్షిపణి కేంద్రాలు, సైనిక స్థావరాలు లక్ష్యంగా దాడి**

**నలుగురు మృతి.. భారీ మూల్యం తప్పదన్న ఇరాన్**

జెరూసలేం, అక్టోబర్ 26: ప్రతీకార దాడులు చేస్తాం.. ఇంతకు ఇంతా బదులు చెప్తాం.. అంటూ గత కొద్ది రోజులుగా ప్రకటనలు చేస్తూ వచ్చిన ఇజ్రాయెల్ అన్నంత పని చేసింది. తమపై ఈ నెలలో ఇరాన్ జరిపిన క్షిపణి దాడులకు ఇజ్రాయెల్ ప్రతీకార దాడులతో బదులు తీర్చుకుంది. శనివారం తెల్లవారుజామున

# నా కోసం ఒక్క మేలైనా ఆయన చేశారా?

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి: “ఆస్తి కోసం.. కన్న కొడుకే కోర్టుకు ఈడ్చి, కేసు పెట్టడంతో అమ్మ కుమిలిపోతోంది. ఇదంతా చూసేందుకే నేను ఇంకా బతికి ఉన్నానా అని రోదిస్తోంది” అని వైఎస్ విజయలక్ష్మి కుమార్తె, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. బెయిల్ రద్దు అవుతుందని తల్లిపై కేసు పెట్టానని జగన్ అనడం దుర్మార్గమని, తన ప్రయోజనం కోసం తల్లిని కోర్టుకు లాగే దౌర్భాగ్యుడు ఎవరైనా ఉన్నారా అంటూ మండిపడ్డారు. శనివారం విజయవాడ కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. జగన్‌కూ .. తనకూ మధ్య ఏర్పడిన ఆస్తుల వివాదం మీడియా ప్రస్తావించగానే... షర్మిల కన్నీరు పెట్టుకున్నారు. “అన్నగా జగన్ ఆదేశించిన వెంటనే ఆనాడు పాదయాత్ర చేశాను. సమైక్యాంధ్ర కోసం పోరాటం చేశాను. కానీ, నాకు ఒక్క మేలైనా జగన్ చేశాడా? ” అని గద్గద స్వరంతో ప్రశ్నించారు. జగన్ కోసం అమ్మ ఎంతో చేశారని, మోకాళ్ల నొప్పులు ఉన్నా .. జగన్‌ను ముఖ్యమంత్రిని చేయడం కోసం ఆ నొప్పులకు ఐస్ రుద్దుకుని మరీ తిరిగారని గుర్తు చేశారు. అలాంటి అమ్మ మీద ఆస్తికోసం జగన్ కేసు పెట్టారని ఆగ్రహించారు. “నాకు మా అన్న అంటే ఎంతో ఇష్టం. అందుకే ఆయన ఆదేశించగానే పాదయాత్ర చేశాను. సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం పోరాడాను. జగన్ కోసం నేను ఏదైనా చేసేందుకు సిద్ధపడ్డాను. జగన్ ఆదేశిస్తే చనిపోతానని తెలిసినా సూర్యుడిని తాకేదానిని. నాకు ఏం మేలు చేశాడో జగన్ చెప్పాలి” అని షర్మిల డిమాండ్ చేశారు. ఆస్తుల వ్యవహారానికి సంబంధించి వైఎస్ రాజశేఖర రెడ్డి అభిమానులకు రాసిన లేఖలో ఉద్దేశపూర్వకంగానే, బాబాయ్ వైవీ సుబ్బారెడ్డి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్లు రాశానని షర్మిల అన్నారు. “జగన్ మోచేతి నీళ్లు తాగుతున్నారని తెలిసే ఆ లేఖలో వైవీ పేరు ప్రస్తావించాను. నా లేఖకు వైవీ స్పందించిన తీరుతోనే ఆయన నైజం .. నిజస్వరూపం అమ్మకు తెలిసిపోయాయి. నేను చెబుతున్నదంతా నిజమని నా పిల్లలపై ప్రమాణం చేసి చెబుతున్నాను. సుబ్బారెడ్డి ప్రమాణం చేయగలరా? నా పిల్లలు సుబ్బారెడ్డి కళ్ల ముందే పెరిగారు. కనీసం వారిపై మమకారం లేదా? వైవీ, ఆయన కుమారుడు.... జగన్ వల్ల లబ్ధి పొందారు” అని షర్మిల విమర్శించారు. జగన్ పేరిట ఆస్తులున్నందునే ఆయన జైలుకు వెళ్లారని వైవీ అంటున్నారని .. అదే నిజమనుకుంటే .. తన పేరు మీద ఇవే ఆస్తులు ఉన్న భారతీ ఎందుకు జైలుకు వెళ్లలేదని షర్మిల ప్రశ్నించారు. ఆస్తులున్నందుకు ఎవరూ జైలుకు వెళ్లరని, చేసిన పనుల వల్ల వెళతారని ఆమె వ్యాఖ్యానించారు. ఎవరైనా గిఫ్ట్ ఇస్తే ఎంవోయూ రాసుకుంటారా అని వైవీ సుబ్బారెడ్డిని నిలదీశారు. ఎంవోయూ రాశారంటేనే ఇవ్వాల్సిన బా?ధ్యత ఉన్నదని అర్థమన్నారు. దీనికి వైవీ సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు.ఆస్తుల బదలాయింపు జరగకపోవడంపై ఒకరోజు జగన్‌ను తన తండ్రి రాజశేఖర రెడ్డి పిలిచి ఆరా తీశారని షర్మిల తెలిపారు. “నాన్నకు అప్పుడు మూడు అడుగుల దూరంలోనే జగన్ ఉన్నారు. ‘నీ తరువాత పాప (షర్మిల) మేలు కోరేది నేనే’ అని నాన్నతో జగన్ చెప్పారు.

## నవంబరు 26న పార్లమెంటు ప్రత్యేక భేటీ

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ, అక్టోబరు 26: కేంద్ర ప్రభుత్వం నవంబరు 26న పార్లమెంటు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నవంబరు 26 నాటికి 75 వసంతాలు పూర్తవుతున్న నేపథ్యంలో రాజ్యసభ, లోక్‌సభ ఉమ్మడి సమావేశం జరగనుంది. ఈ మేరకు శనివారం కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. నవంబరు 26న పార్లమెంటులోని సంవిధాన్ సదాన్‌లో ఉభయ సభల సంయుక్త సమావేశం జరగనుందని అధికారులు తెలిపారు. 1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించగా 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చింది. కాగా, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125వ పుట్టిన రోజు 2015 ఏప్రిల్ 14 సందర్భంగా నవంబరు 26ను జాతీయ న్యాయదినోత్సవంగా కేంద్రం ప్రకటించింది.

## ఎన్నికల్లో పోటీ చేయడమే కొత్త.. ప్రజా పోరాటాలు కొత్త కాదు

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తుండడం ఇదే మొదటిసారి అయినప్పటికీ ప్రజా పోరాటాలు తనకు కొత్త కాదని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం వారి తరఫున ఎన్నో పోరాటాల్లో పాల్గొన్నానని గుర్తుచేశారు. రాజ్యాంగం నిర్దేశించిన విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణ, న్యాయం కోసం పోరాటం సాగించానని, అదే తన జీవితానికి కేంద్ర బిందువు అని వెల్లడించారు. ఈ మేరకు వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ ప్రజలకు రాసిన బహిరంగ లేఖను ప్రియాంక శనివారం విడుదల చేశారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ వారికి ప్రతినిధిగా వ్యవహరించారని తెలియజేశారు. వయనాడ్ ప్రజలతో కలిసి పనిచేస్తానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రకటించారు. నవంబర్ 13న జరిగే ఉప ఎన్నికల్లో తనను గెలిపించాలని వయనాడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తనను ఎంపీగా గెలిపిస్తే ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తానని ఉద్ఘాటించారు. ప్రజా సేవకురాలిగా తన ప్రయాణానికి వయనాడ్ ప్రజలే మార్గదర్శకులు, గురువులు అని ప్రియాంక స్పష్టంచేశారు. తన సోదరుడు రాహుల్ గాంధీపై చూపిన ప్రేమానురాగాలే తనపైనా చూపించాలని కోరారు. సహజసిద్ధమైన ప్రకృతి అందాలు, అరుదైన వనరులను బహుమతిగా పొందిన వయనాడ్‌కు ప్రజాప్రతినిధి కావడం తన అదృష్టంగా, గర్వకారణంగా భావిస్తానని పేర్కొన్నారు.

## అధికారులు ఏం చేస్తున్నారు?

స్పష్టం చేశారు. ఆయా ప్రాజెక్టలకు అటవీ అనుమతుల సాధనలో జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి రాష్ట్ర ప్రగతికి ప్రతిబంధకంగా మారిందని అన్నారు. శనివారం సచివాలయంలో రోడ్లు, భవనాలు, అటవీ శాఖల అధికారులతో ఇద్దరు మంత్రులు నిర్వహించిన సమీక్షలో పలు రహదారుల పరిస్థితిపై చర్చించారు. రాష్ట్రంలో ఐదేళ్లుగా 7 రోడ్డు ప్రాజెక్టుల పనులు, నాలుగేళ్లుగా ఒక ప్రాజెక్టు, మూడేళ్లుగా 20 ప్రాజెక్టులు, ఏడాది కాలంగా 31 ప్రాజెక్టులు అటవీ అనుమతులు లేక ఆగిపోయాయని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. గత ఐదేళ్లుగా ఇన్ని అనుమతులు పెండింగ్ లో ఉంటే రెండు శాఖల అధికారులు ఏం చేస్తున్నారని మంత్రి ప్రశ్నించారు.

# మండలం కోసం ఏకమైన ఉద్యమకారులు, సామాజికవేత్తలు





(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంగా జాయంట్ యాక్షన్ కమిటీ ఏర్పడింది. మండలంలోని సామాజిక ఉద్యమకారులందరూ కలిసి ఒక సామాజిక ఉమ్మడి ఉద్యమ వేదికగా ఏర్పడ్డారు. శనివారం మండలంలోని నెమ్మికల్లు పూర్ణిమ ఫంక్షన్ హాల్లో సమావేశమైన సామాజికవేత్తలు జేఏసీని ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహిత భూపతి రాములు మాట్లాడారు. జేఏసీ ఈ ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. ప్రజల తరఫున గళం వినిపించే దిశగా జేఏసీ పని చేస్తుందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలకు సరైన విద్య, వైద్యం, రక్షణ పొందే విధంగా పాటుపడుతుందన్నారు. దీనికి న్యాయ, వైద్యరంగ నిపుణుల సహకారం తీసుకుంటుందని వెల్లడించారు. రాజకీయాల్లో మార్పు, కొత్తదనం కోసం యువతను ప్రోత్సహిస్తుందని భూపతి రాములు స్పష్టం చేశారు. మండల వ్యాప్తంగా ప్రతిభావంతులను గుర్తించి జేఏసీ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ప్రతి సామాన్య పౌరుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఫలాలు అందేలా పోరాటం చేస్తుందని వివరించారు. బెల్టు షాపులు, బహిరంగ మద్యపాన నిషేధం అమలుకు పాటుపడుతుందన్నారు. జేఏసీ చేపట్టిన ప్రజా సంక్షేమ, సామాజిక కార్యక్రమాలకు అన్ని పార్టీలు, ఉద్యమ సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన జేఏసీ కమిటీ ఇదే..

జేఏసీ మండల అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు భూపతి రాములు, గౌరవ సలహాదారు మరియు లీగల్ అడ్వైజర్‌గా న్యాయవాది దండ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు, కార్యనిర్వాహకులుగా గంపల కృపాకర్, ప్రధాన కార్యదర్శిగా దొంతగాని కరుణాకర్, కోశాధికారిగా మేడి కృష్ణ, సంస్కృతిక కార్యదర్శిగా గుండు వెంకన్న, అధికారిక స్పోక్ పర్సన్స్ భారీ అశోక్, పందిరి మాధవరెడ్డి, తగుళ్ల జనార్ధన్ యాదవ్, నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్, కిరణ్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రంలో ఇదే మొదటి జేఏసీ..**

మండలాభివృద్ధి, రాజకీయాల్లో మార్పు, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో జేఏసీ ఏర్పడటం రాష్ట్రంలో ఇదే మొదటిది. ఎలాంటి రాజకీయ కాంక్ష, స్వలాభం, స్వార్ధం లేకుండా మండలంలోని సామాజికవేత్తలు, ఉద్యమకారులు కలిసి జేఏసీగా ఏర్పడటంతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ జేఏసీ ఆధ్వర్యంలో మండలంలో బెల్ట్ షాపులను మూసివేయించడంతోపాటు విద్యా, వైద్యం అందించేందుకు కృషి చేయనున్నారు. అలాగే ప్రజలకు సరైన న్యాయసలహాలు అందించేందుకు కృషి చేయనుంది. ఇప్పటికే జేఏసీ అధ్యక్షుడు సారధ్యంలో గ్రామస్తులంతా కలిసి మండలంలోని గట్టికల్లు గ్రామంలో బెల్ట్ షాపులను మూసివేయించారు. ఇస్తాలపురం, పాతర్లపహాడ్ గ్రామాల్లోనూ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తున్నారు. ఈ గ్రామాల స్ఫూర్తిగానే మండలంలోని అన్ని గ్రామాల్లో సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు జేఏసీ కృషి చేయనుంది. ఇందుకు ఆయా గ్రామాల సామాజికవేత్తలు, ఉద్యమకారులు, విద్యావేత్తలు, యువజన, మహిళా సంఘాలతో కలిసి పని చేయనున్నారు.

# ప్రతీకారం ప్రజ్వరిల్లింది

(మొదటి పేజీ తరువాయి)

ఆ దేశ స్థానిక స్థావరాలు లక్ష్యంగా ఇజ్రాయెల్ వాయుసేన దాడికి దిగింది. ఈ దాడులతో ఇద్దరు సైనికులు సహా నలుగురు మృతి చెందినట్టు ఇరాన్ తెలిపింది.తమ క్షిపణి, డ్రోన్ల తయారీ కేంద్రాలు, క్షిపణి ప్రయోగ కేంద్రాలు, ఇతర సైనిక స్థావరాలు లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రతీకార దాడి జరిపిందని, దీనికి ఆ దేశం భారీ మూల్యం చెల్లించక తప్పదని ఇరాన్ హెచ్చరించింది. రాజధాని టెహ్రాన్‌తో పాటు ఇలాం, ఖుజెస్థాన్ ప్రాంతాల్లోని సైనిక స్థావరాలు ఇతర ప్రాంతాలు లక్ష్యంగా దాడులు జరిగాయని, నష్టం పరిమితంగానే ఉందని తెలిపింది.తమ విమాన సైనిక వ్యవస్థను యాక్టివేట్ చేశామని, పలు ఇజ్రాయెల్ రాకెట్లను కూల్చి వేశామని ఇరాన్ సైన్యం తెలిపింది. కాగా, ముందు జాగ్రత్త చర్యగా తమ దేశ గగనతలాలను మూసివేస్తున్నట్టు ఇరాన్, ఇరాక్, సిరియాలు ప్రకటించాయి. టెహ్రాన్‌లో శనివారం భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్టు ఇరాన్‌కు చెందిన టీవీ నిర్ధారించింది. ఇరాన్‌పై దాడి జరగడానికి కొద్ది సేపు ముందే దాడి గురించి వైట్ హౌస్ వర్గాలు గుర్తించినట్టు ఫాక్స్ న్యూస్ తెలిపింది.

**ఇరాన్ మూల్యం చెల్లించుకుంది**

అక్టోబర్ 1న ఇరాన్ 100కు పైగా క్షిపణులతో తమ దేశంపై జరిపిన దాడికి ప్రతీకారంగానే ప్రతి దాడి చేసినట్టు ఇజ్రాయెల్ మిలిటరీ(ఐడీఎఫ్) తెలిపింది. తమపై భూతలం నుంచి వాయు మార్గంలో వెళ్లే క్షిపణుల ప్రయోగ కేంద్రాలను ధ్వంసం చేశామని తెలిపింది. 100 విమానాలతో 20 టార్గెట్లపై తాము జరిపిన దాడి ముగిసినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే చమురు కేంద్రాలపై దాడి గురించి ఐడీఎఫ్ ఎలాంటి ప్రకటన చేయలేదు. ‘ఇప్పటివరకు ఇరాన్ మా దేశంపై ప్రత్యక్షంగా దాడి చేసింది. ఆ దాడిలో పౌరులను కూడా లక్ష్యంగా చేసుకుంది. దానికి ఇప్పుడు ఆ దేశం మూల్యం చెల్లించుకుంది’ అని ఇజ్రాయెల్ మిలిటరీ అధికార ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ హగరీ ఒక వీడియో ప్రకటనలో తెలిపారు. తమ పని తాము పూర్తి చేశామని.. ఇక దీనిపై ఇరానే స్పందించాలని ఆయన అన్నారు. 1980 నుంచి నిరంతరం ఇరు దేశాల మధ్య ఘర్షణ కొనసాగుతున్నది. అయితే అప్పటి నుంచి నిత్యం కాల్పులను ఎదుర్కొంటున్నప్పటికీ ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఇలా బహిరంగంగా దాడి చేయడం ఇదే తొలిసారి.కాగా, ఇరాన్‌పై చేసిన తాజా దాడి 1981లో ఇరాక్‌పై ఇజ్రాయెల్ చేసిన ‘ఆపరేషన్ ఒపేరా’ను గుర్తుకు తెచ్చింది. ఇజ్రాయెల్ అప్పుడు కూడా వైమానిక దాడిలో ఇరాక్‌లోని ఒసిరాక్ న్యూక్లియర్ రియాక్టర్‌ను ధ్వంసం చేసింది. శత్రు దేశం రాడార్లకు దొరక్కుండా ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు ఆ దేశంలోకి చొరబడి విజయవంతంగా దాడి చేసి సురక్షితంగా వెనక్కి వచ్చాయి.ఇజ్రాయెల్‌పై దాడులను సౌదీ అరేబియా ఖండించింది.

# 39 మంది సస్పెండ్..

హైదరాబాద్: పోలీస్ ఉద్యోగంలో ఉండి ధర్నాలు, ఆందోళనలకు నాయకత్వం వహించారని.. నిరసనలను ప్రేరేపించి క్రమశిక్షణను ఉల్లంఘించారని 39 మంది మంది తెలంగాణ స్పెషల్ పోలీస్ (టీజీఎస్పీ) సిబ్బందిపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. అందులో వివిధ బెటాలియన్లకు సంబంధించి హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ హోదాల్లో పనిచేస్తున్న సిబ్బంది ఉన్నారు. టీజీఎస్పీ బెటాలియన్లలో ఆందోళనలకు నేతృత్వం వహించిన, ఇంటర్వ్యూలు ఇచ్చినవారిని గుర్తించి.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 311 ప్రకారం ఈ చర్యలు తీసుకున్నట్టు తెలిసింది. అంతకుముందు టీజీఎస్పీ సిబ్బంది ఆందోళనలపై డీజీపీ జితేందర్ ప్రకటన విడుదల చేశారు. వారి సమస్యలను సానుభూతితో పరిశీలిస్తామని, సిబ్బంది యథావిధిగా విధుల్లో చేరాలని హామీ ఇస్తూనే.. క్రమశిక్షణ ఉల్లంఘనను తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. టీజీఎస్పీ సిబ్బంది పోలీసు శాఖ ప్రతిష్టకు మచ్చ తెచ్చేలా వ్యవహరించరాదని.. నిబంధనలు ఉల్లంఘించే సిబ్బందిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో శనివారం రాత్రి 39 మంది టీజీఎస్పీ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ నిరసనలు, ఆందోళనలపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి, తదనుగుణంగా చర్యలు చేపడతామని అందులో పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీలో టీజీఎస్పీ పోలీసు సిబ్బంది విధులకు అనుసరించిన విధివిధానాలే తెలంగాణ రాష్ట్రంలోనూ కొనసాగుతున్నాయని డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్, స్పెషల్ పోలీస్ ఎంపిక రాత పరీక్షలో మెరిట్ ఆధారంగానే అభ్యర్థులు కోరుకున్న విధంగా జరిగాయన్నారు. దాదాపుగా అన్ని రాష్ట్రాలు ఈ రకమైన విధానాలనే అమలు చేస్తున్నాయన్నారు. ఇతర ప్రభుత్వ విభాగాల ఉద్యోగులకు లేనివిధంగా టీజీఎస్పీ సిబ్బందికి సరెండర్ లీవులు, అదనపు సరెండర్ లీవులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

# కొడంగల్ నుంచే రేవంత్ పతనం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత ఇలాఖాలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం పర్యటనలో ఉండగానే.. సొంత పార్టీకి చెందిన పలువురు నేతలు సీఎంకు షాకిచ్చారు. పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డితోపాటు.. బీఎస్పీ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన నర్మద బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దాదాపు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు కూడా కారెక్కారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ మాజీ ఎంపీపీ, బీఎస్పీ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నర్మదా, పలువురు కాంగ్రెస్ నాయకులు కారెక్కారు. వీరందరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించే దిశగా పని చేస్తామని నేతలు పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని వారు ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని రేవంత్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిం చారని, అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికను పక్కన పెట్టారని.. కేవలం కమిషన్ల కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును చేపట్టారని ఆరోపించారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు పలు వర్గాల ఆందోళనలు, ధర్నాలతో తెలంగాణ అట్టుడుకుతోందని, మంత్రులు మాత్రం విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్లు ప్రగతిపథంలో పరుగులు పెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గుతోందని, కాంగ్రెస్ నేతల ఆదాయం మాత్రం పెరుగుతోందని కేటీఆర్ అన్నారు.



# స్కిల్స్ యూనివర్సిటీకి ‘మేఘా’ రూ.200 కోట్లు

చేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూ నాలను, డిజైన్లను ఈ సమావేశంలో ప్రదర్శించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి వర్సిటీ భవనాల నిర్మాణ పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో మేఘా సంస్థ శనివారం అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, యూనివర్సిటీ వైస్ చాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు జరిగాయి. హైదరాబాద్ శివారులోని కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం రేవంత్ ఇటీవల భూమి పూజ చేసిన సంగతి తెలిసిందే.

# నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడం తోనే రైతులకు పెట్టుబడి తక్కువ దిగుబడి ఎక్కువ

## నూజివీడు సీడ్స్ ఏ ఎస్ ఎమ్ మురళీమోహన్



మహబూబాబాద్/కొత్తగూడ 26(డైలీ రిపోర్ట్): నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడంతోనే రైతులకు పెట్టుబడి తక్కువ దిగుబడి ఎక్కువ వస్తుందని నూజివీడు సీడ్స్ వరంగల్ ఏఎస్ఎమ్ మురళీమోహన్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని లడాయిగడ్డ గ్రామానికి చెందిన కుస వెంకటయ్య అనే రైతు పొలంలో వేసిన నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడం పై నూజివీడు సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ రైతు క్షేత్ర ప్రదర్శనకు హాజరైన ఏఎస్ఎం మురళీమోహన్ మాట్లాడుతూ రైతులు అన్ని విధాల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి లాభాలను పొందాలంటే నూజివీడు సీడ్స్ వారి వరి వంగడంతోనే సాధ్యమని అన్నారు. అనంతరం రైతు వేసిన సంధ్య వరి వంగడంపై రైతులకు అవగాహన కల్పించారు. సంధ్య వరి వంగడం ఎటువంటి తెగుళ్ళకైనా తట్టుకుంటుందని, ఇతర రకాలతో పోల్చుకుంటే ఈ యొక్క సంధ్య వరి వంగడం ఒక్క గొలుసుకు 450 గింజలు కలిగి ఉంటుందని అధిక బరువు ను కలిగి ఉంటుందని అన్నారు. నూజివీడు సీడ్స్ కంపెనీ గత 50 సంవత్సరాల నుండి రైతులకు మేలైన విత్తనాలను అందిస్తున్నదని ఈ యొక్క విత్తనాలను వేసిన రైతులు అధిక లాభాలను పొందుతున్నారని అన్నారు. కావున రైతులు అంత కూడా అధిక దిగుబడి పొందాలంటే నూజివీడు సీడ్స్ వారి నాణ్యమైన మేలైన విత్తనాలతోనే సాధ్యమని అన్నారు. యొక్క రైతు క్షేత్ర ప్రదర్శనకు 150 మంది రైతులు హాజరు కావడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక డీలర్ లూనావత్ జగన్, కొత్తగూడ టీఎఫ్ఏ రాజ్ కుమార్, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచండి



**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో :** తెలంగాణ సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు అనంతరం మాట్లాడుతూ బోథ్ ప్రాంతం యందు శనగ పండించే రైతులు అధికంగా ఉన్నందున నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని విత్తన తయారీదారులకు అన్యాయం జరగకుండా రైతులతో ఒప్పందం చేసుకోవాలని కోరడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందించిన అన్వేష్ రెడ్డి త్వరలో రైతులతోనే మాట్లాడి తగు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడతామని వెల్లడించారు, తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాలను మార్కెట్లో అందుబాటులో ఉంచుతామని రైతులు అట్టి విత్తనాలను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు . ఇట్టి కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ అబ్రాహార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ అబుద్, పాల్గొన్నారు.

## అర్హత కలిగిన పట్టభద్రులందరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టుశ్రీధర్



**26(డైలీ రిపోర్ట్):** రాష్ట్రంలో త్వరలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలోని పట్టభద్రులు, తమ ఓటు ద్వారా ఎమ్మెల్సీని ఎన్నుకోవాల్సి ఉంది. చివరి తేదీ నవంబరు 6 సమీపిస్తున్నా పట్టభద్రులు, ఓటు హక్కు కోసం దరఖాస్తు చేయడంలో వెనకబడిపోతున్నారనిఅర్హత కలిగిన పట్టభద్రులందరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది 2021 అక్టోబరు 31వ తేదీ నాటికి డిగ్రీ పూర్తి చేసినవారు పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్లుగా నమోదు దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్నికల కమిషన్? రూపొందించిన ఫాం-18 పూరించి నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో అందజేసిన లేదా ఆన్లైన్ లో కూడా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని మెట్టుశ్రీధర్ తెలిపారు

## కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభకు ఆర్థికంగా హార్దికంగా సహకరించండి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ, గంగారం, గూడూరు సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం



**మహబూబాబాద్/కొత్తగూడ 26(డైలీ రిపోర్ట్):** భూమి భుక్తి విముక్తి కోసం జరిగిన గోదావరిలోయసాయుధ ప్రతిఘటన పోరాటంలో అమరులైన వీరులను స్మరిస్తూ నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల స్మారక బహిరంగ సభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ, గంగారం, గూడూరు సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో పేద ప్రజల కోసం ప్రతిఘటన సాయుధ పోరాటాన్ని నిర్మించి ప్రజలకు పోడు భూములను పంచి పెట్టి, ఆదివాసి గిరిజన పేద పొడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలబడి అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల కోసం అసమాన త్యాగాలు చేసి ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాలకు పునరాంకితం అవుతూ నవంబర్ 7న పాకాల కొత్తగూడం మండల కేంద్రంలో జరుగు కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభకు వర్తక వాణిజ్య వ్యాపార యాజమాన్యాలు, ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఉద్యమ శ్రేయోభిలాషులు ఆర్థికంగా హార్దికంగా కరించాలని కోరారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో, యుగంధర్, పసునూరి రాజమల్లు,పిట్టల దేవేందర్, మంగన్న, రాసమల్ల శ్రీను, ఈసం రామస్వామి, రామ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## 31న ఏఐటీయూసీ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు..మండల ఏఐటీయూసీ మండల కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య



**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో :** అదిలాబాద్. జిల్లా ఇచ్చోడ .మండలంలో. ఏఐటీయూసీ .ఆధ్వర్యంలో 105. ఐదవ .ఆవిర్భావ దినోత్సవం./ 31 ./10 ./2024./న విజయవంతం చేయండి ప్రియమైన కామ్రేడ్స్ దేశంలో అతిపెద్ద కార్మిక సంఘంలో ప్రధానమైన అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి .1920. అక్టోబర్ 31న ప్రాముఖ్య . స్వతంత్ర ఉద్యమ నాయకులు లాల్ జలపతిరాయ్ అధ్యక్షన మొదటి మహాసభ ముంబైలో జరిగింది ఈ మహాసభకు దేశభక్తులైన స్వాతంత్ర ఉద్యమ నాయకులు మోతిలాల్ నెహ్రూ జవహర్లాల్ నెహ్రూ రాజేంద్రప్రసాద్ సి ఆర్ దాస్ సుభాష్ చంద్రబోస్ మా సభకు సందేశాలు పంపించారు దేశ జాతీయ. ఉద్యమం నాయకులు మార్క్ లిస్ట్ సోషలిస్ట్ భావాలకు ఆకర్షితులై కార్మిక సంఘాలకు నాయకత్వం వహిస్తూ . కార్మికులు కర్షకులు . ఏఐటీయూసీ ..ప్రతి సంఘ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాము ఏఐటియూసి 105. . ఐదవ దినోత్సవాన్ని ఘనంగా దీపావళి పండగ జరుపుకోవాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఇచ్చోడ మండల ఏఐటీయూసీ మండల కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య పిలుపునివ్వడం జరిగింది ఇచ్చోడ. మండల కమిటీ తరఫున కోరుతున్నాము.

## మనోహర్ మహారాజ్ పుణ్యతిథి కమిటీ ఏర్పాటు

**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని దెగమా గ్రామంలో పరమ పూజ్యులు స్వర్గీయ శ్రీ శ్రీ శ్రీ మనోహర్ మహారాజ్ గారి పుణ్యతిథి నిర్వహణ కొరకు అత్యవసర కమిటీని పర్ధన్ పురోహిత్ మండల కమిటీ అధ్యక్షులు కుర్సెంగ దేవిదాస్ ఆధ్వర్యంలో పుణ్యతిథి నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు ఈ కమిటీ కి అధ్యక్షులుగ మేస్రం నాందేవ్, ఉపాధ్యక్షులు వడ్డి ఉత్తమ్, కార్యదర్శి ఉయిక సుదర్శన్ లు ఎకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ పర్ధన్ పురోహిత్ కమిటీ పెద్దలు మేస్రం కృష్ణమూర్తి, శేషనారాయణ, పాండురంగ్, కుస్రం లక్ష్మణ్ మరియు ఏసాపూర్, మోర?ండి, జాతర్ల మండల పర్ధన్ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.






## భారతి విద్యాలయ స్కూల్లో ఆకర్షణీయంగాఎడ్యుకేషన్ ఎక్స్ పో

**కూకట్ పల్లి :(డైలీ రిపోర్ట్ ) :**ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ భారతి విద్యాలయ పాఠశాలలో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఎక్స్ పో ఆకర్షణీయంగా జరిగింది. శనివారం పాఠశాల ప్రాంగణం లో ఎల్.కె.జి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు వివిధ రకాల నమూనాలు,ప్రాజెక్ట్స్ తయారు చేసి తీసుకొని వచ్చారు. పిల్లలు తెచ్చిన నమూనాలను పాఠశాల ఛైర్మెన్ ఇంద్రసేన రెడ్డి,హెడ్మాస్టార్, ఉపాధ్యాయురాళ్లతో కలిసి సందర్శించారు. విద్యార్థులు వారు తెచ్చిన ఇన్నోవేటివ్ ల గురించి చక్కగా వివరించారు. అనంతరం ఛైర్మెన్ మాట్లాడుతూ,విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలో ఉన్న ప్రతిభకు పదునుపెట్టడానికి ఇలాంటి ప్రదర్శనలు తోడ్పడుతాయని,పిల్లలు తెచ్చిన ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు,తల్లితండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల 10 వతరగతి గ్రేడ్1,2 విద్యార్థులకు నగదు



**మహబూబాబాద్ 26(డైలీ రిపోర్ట్):** వై.యం.సి.ఎ కార్యదర్శి బొడ్డు సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ హాజరై మాట్లాడుతూ వై.యం.సి.ఎ యొక్క సేవా భావము గొప్పదని భారతదేశంలో మొట్టమొదటి పిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల తమిళనాడులో స్థాపించి ఎంతోమంది క్రీడాకారులను తయారుచేసి భారతదేశం తరుపున పాల్గొనుటకు ప్రోత్సహించిందని, విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదివి దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. మంచి సేవాభావము కలిగి తల్లిదండ్రుల కోరిక తీర్చాలని దేశాభివృద్ధి విద్యార్థులైన మీపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల విధ్యాధికారి వి.వెంకటేశ్వర్లు, పాఠశాల ఇంఛార్జ్ జి. సంజీవ, వై.యం.సి.ఎ మెంబర్స్ రెవరెండ్. అనూదీప్, ట్రెజరర్ బొడ్డు శశికర్, శకుంతల, కె. సతీష్, బి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కష్టాలు, కన్నీళ్లు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది: తమ్మినేని




**సంగారెడ్డి ,డైలీ రిపోర్ట్ అక్టోబర్ 26:** కష్టాలు, కన్నీళ్లు ఉన్నంతకాలం ఎర్రజెండాలు ఉంటాయని సీపీఎం రాష్ట్ర కార్య దర్శి తమ్మినేని వీరభద్ర అన్నారు. నేడు సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన సీపీఎం రాష్ట్ర మహాసభల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే అని తమ్మినేని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.





# ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

**సంగారెడ్డి ఎస్పీ రూపేష్ .. అమరవీరుల వారోత్సవాలలో రక్తదానం చేసి, పోలీస్ ఆయుధాలపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం**







**సంగారెడ్డి, అక్టోబర్ 26, (డైలీ రిపోర్ట్):** ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఇతరులను ఆదుకోవాలని సంగారెడ్డి ఎస్పి చెన్నూరు రూపేష్ తెలిపారు. శనివారం సంగారెడ్డి పట్టణంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో రక్తదానం చేసి, పోలీస్ ఆయుధాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. పోలీస్ అమరవీరులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని సూచించారు. రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలు కాపాడాలని తెలిపారు. పోలీసులు సమాజంలో అందరికీ ఆదర్శంగా ఉండాలి అన్నారు. విద్యార్థినిలకు పోలీసులు ఉపయోగించి తుపాకులపై అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి అదనపు ఎస్పీ సంజీవరావు, డీఎస్పీలు సత్య గౌడ్, రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అల్యూమినియం ఫ్రేమ్‌లను చోరీకి పాల్పడుతున్న ముఠా ని అరెస్ట్ చేసిన మహేశ్వరం పోలీసులు






మహేశ్వరం,అక్టోబర్ 26(డైలీ రిపోర్ట్): లిరంగరెడ్డి జిల్లా మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో అల్యూమినియం ఫ్రేమ్‌లను చోరీకి పాల్పడుతున్న ముఠా ని అరెస్ట్ చేసిన మహేశ్వరం పోలీసులు వాహనం తో పాటు 14 అల్యూమినియం ఫ్రేమ్ లు, 9 లక్షల డబ్బై వేల నగదు 7 సెల్ ఫోన్ లు స్వాధీనం 12లక్షల అల్యూమినియం ఫ్రేమ్స్ కాస్ట్ మెటీరియల్ స్వాధీనం ఈ సంధర్భంగా ఏసిపి లక్ష్మికాంతరెడ్డి మహేశ్వరం మాట్లాడుతూ సిరిగిరిపురం రెవెన్యూ, ఖైలాష్ కౌంటీ పక్కన, మహేశ్వరం మండలానికి చెందిన వాండర్ బిల్ట్ గ్రూప్ మరియు A1 రాములు యొక్క TATA మెగా బ్ర నం. TS-07-UE-7830 రవాణా చేసి, వాటిని విక్రయించారు. A6కి: కోనవేని రాకేష్, పై మెటీరియల్‌ని కత్తిరించిన తర్వాత అతను A7: తాడిశెట్టి శ్రీధర్‌కి విక్రయించాడు. 2 రోజుల తర్వాత, అంటే 23.10.2024న నిందితులు ఏ-1: కురువ రాము, ఏ8: కొత్తకుర్వ అనిల్, ఏ9: బోయ్య అనిల్, ఏ10: కురువ శివ, ఏ11: కోరి.అనిల్, ఒక సీసీఎల్‌వోలు ఒకే ప్రాంతానికి వచ్చి దొంగతనానికి పాల్పడ్డారు. 19 అల్యూమినియం ఫ్రేమ్‌లు మరియు అదే ఆటోలో లోడ్ చేయబడ్డాయి. అనంతరం తమ వద్దకు ఎవరు వచ్చి వెంబడించడంతో భయపడి అక్కడి నుంచి పారిపోయి మహేశ్వరం డబుల్ బెడ్‌రూం వెనుక ఉన్న పొదల్లోకి వెళ్లి అల్యూమినియం షీట్లు నిపిన వాహనాన్ని అక్కడే వదిలేసి అక్కడి నుంచి పారిపోయారు. అనంతరం 26.10.2024న తెల్లవారుజామున 5:00 గంటల ప్రాంతంలో రాము తన స్నేహితులు కొత్తకుర్వ అనిల్, బోయ అనిల్, కుర్వ శివ, కుర్వ వంశీ, కోరి అనిల్‌లతో కలిసి అల్యూమినియం లోడుతో మహేశ్వరం డబుల్ బెడ్‌రూమ్‌కు తిరిగి వచ్చారు. షీట్లు. ఆ సమయంలో మఫ్టీ పోలీసులు వారిని పట్టుకున్నారు. కేసును ఛేదించినా మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి ఎస్ఐ మధుసూదన్ లను మహేశ్వరం క్రైమ్ టీమ్ కి ఏసిపి అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్, బీ ఎస్పి పార్టీ నాయకులు

**సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ లో పర్యటించిన రోజే ఎదురు దెబ్బ.. పార్టీ కాండువ కప్పి స్వాగతించిన కేటీఆర్**





**వికారాబాద్ జిల్లా కొడంగల్ అక్టోబర్26బీ డైలీ రిపోర్ట్ :** కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీఎస్పి పార్టీ నాయకులు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ కాండువ కప్పుకున్నారు. శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు,బీఎస్పి పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్మదా మరియు పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని,ప్రజా విశ్వసం కోల్పోయిందన్నారు.




# ఎఎంసీ డైరెక్టర్ గా ఎన్నికైన కొండకల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్ల శ్రీహరి

**శంకర్పల్లి :అక్టోబర్ 26:(డైలీ రిపోర్ట్):**కొండకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్ల శ్రీహరి ని ఏఎంసీ డైరెక్టర్ పదవికి నియమించడం స్థానిక రాజకీయాల్లో ముఖ్యమైన ఘటనగా నిలిచింది. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే కాలే యాదయ్య కు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు .శ్రీహరి మాట్లాడుతూ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాపై చూపించిన నమ్మకానికి కృతజ్ఞతలు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు తప్పకుండా ఉంటుందని తెలియజేశారు. ఈ నియమంతో, గ్రామ అభివృద్ధి దిశగా మంచి మార్గాలు చరిత్రించబడతాయని ఆశిస్తున్నట్లు అన్నారు.ఈ సంఘటన గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఒక ఉత్సాహభరిత దశను తీసుకురావడమే కాకుండా, పార్టీ సభ్యుల మధ్య సంయుక్తతను పెంచే అవకాశాన్ని కూడా అందిస్తోంది. స్థానిక నాయకత్వం ఈ విధంగా ఉత్ప్రేరణకు దారితీస్తుంది, ఇది ప్రజలకు కూడా మంచి సంకేతంగా మారుతుంది అని అన్నారు

# అకాడమిక్ హైట్స్ విజయోత్సవం

**సైనా నెహ్వాల్ పథకాలు అందజేత**

**ఢిల్లీలో ప్రతిభ కనబరిచిన అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు**





**అమీన్‌పూర్, అక్టోబర్ 26 ( డైలీ రిపోర్ట్ ):** అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ పాఠశాలల 11వ మెగా కాంపిటీషన్స్ తేది 01-10-2024 న ఢిల్లీలో నిర్వహించబడింది. దీనిలో అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ బీరంగూడ పాఠశాల నుండి 103 మంది విద్యార్థులు వివిధ రకాల పోటీలలో పాల్గొన్నారు దీనిలో భాగంగా 25 స్వర్ణ పథకాలు 26 వెండి పతకాలు 28 రజిత పథకాలు సాధించారు. ఉత్సవాల అనంతరం భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ చేతుల మీదుగా పథకాలు అందుకున్నారు. దీని పురస్కరించుకొని 26-10-2024 శనివారం రోజున అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ బీరంగూడ పాఠశాలలో విజయోత్సవాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు సిహెచ్ శ్రీనివాసరావు,ఆర్ శిరీష, ప్రధానోపాధ్యాయులు పరిమళ పాల్గొన్నారు దీనిలో భాగంగా విద్యార్థులను ఉపాధ్యాయులను తల్లిదండ్రులను అభినందించారు మరియు పథకాలను ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

# ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

**ముఖ్యఅతిథిగా హాజరై, టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సోదరుడు పుట్టా రవి కుమార్**




**ఏలూరు, అక్టోబరు 26 (డైలీ రిపోర్ట్):** తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ప్రారంభించారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సోదరుడు పుట్టా రవి కుమార్ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లా పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టేందుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు రవికుమార్ తెలిపారు. రూ.100లకు సాధారణ సభ్యత్వం, రూ. లక్ష కడితే వారికి శాశ్వత సభ్యత్వాన్ని తెలుగుదేశం పార్టీ అధిష్టానం కల్పించిందని రవికుమార్ తెలిపారు. 2024 సం,, నుండి 2026 సం,, వరకు రూ.100 సభ్యత్వంతో కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద భీమాతో పాటు కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం తెలుగుదేశం పార్టీ సాయం అందిస్తుందని రవికుమార్ స్పష్టం చేశారు. టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో విజయవంతం చేయాలని రవికుమార్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయానికి వచ్చే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఇచ్చోడ పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- రక్షక భట నిలయంలో
- రక్తదాన శిబిరానికి ఊహించనిస్పందన
- ప్రజల కోసమే మీ ఇచ్చోడ పోలీస్
- రక్తదాన ఒక్క పిలుపుతో కదిలిన యువత
- రక్తదాతలారా మీరు రియల్ హీరోస్
- రక్షణ నే కాదు రక్తాన్ని ఇచ్చి ప్రాణ రక్షకులుగా నిలిచిన సిఐ.భీమేష్, ఎస్ఐ. తిరుపతి
- మేము సైతం అంటూ రక్త దానం చేసిన సిబ్బంది
- మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు
- ఒక్క చుక్క రక్తం ఎందరో జీవితాలకు వెలుగు-రక్త దాతలు మీరు స్ఫూర్తి ప్రదాతలు
- రక్షక భటులు ఆగే శ్వాసలకు రుధిర జ్యోతులుగా
- యువత ఉత్సాహంతో ఊపిరిల కోసం రక్తదానం
- ఆపదలో ఆపద్బాంధవులు ఎందరికో స్ఫూర్తి దాతలు
- రక్తదానం నిండు జీవితాలకు రక్షణ- ఇచ్చోడ సీఐ భీమేష్ ఎస్సై తిరుపతి




**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరం లో ఇద్దరు మహిళలు మేము సైతం అని ముందుకు వచ్చి రక్తం దానం చేశారు. మండల కేంద్రంలోని స్థానిక సుభాష్ నగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ ఆర్మీ కడమంచి నాగేష్ తన భార్య మరియు వారి బంధువు అయిన ఇద్దరు మహిళలు బుడగ జంగం సంఘ జిల్లా ,మండల నాయకులు పేర్ల గంగయ్య గడ్డం రవి, ల ప్రోత్సాహంతో 12 మంది రక్తదాన శిబిరంలో పాల్గొనగా 2 మహిళలు ఈ రక్తదాన శిబిరంలో తమ వంతుగా రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా ఇచ్చోడ సిఐ భీమేష్ మాట్లాడుతూ.... రక్తదానం చేసిన వారిని అభినందించారు. ముఖ్యంగా మహిళలు రక్తదానం చేయడం చాలా అరుదైన విషయమని.. మహిళలకి చాలా అత్యవసర సందర్భాలలో రక్తం అవసరం అవుతుందని ఇలా మహిళలు మరింత ముందుకు వచ్చి పలు సందర్భాలలో చేపట్టి రక్తదాన శిబిరాలలో రక్తం దానం చేస్తే ఎంతోమందికి పరోక్షంగా సహాయం చేసిన వారిని అవుతాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ నవీన్ , ఇచ్చోడ ఎస్సై తిరుపతి, నేరడిగొండ ఎస్సై శ్రీకాంత్, గుడిహత్నూర్, ఎస్సై ఇమ్రాన్, మరియు యువకులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయి సెంటర్లను అభివృద్ధి చేస్తాం: బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్





## దీపావళి పండుగకు సెలవులు ప్రకటించే విధంగా కృషి చేస్తాం

### దండారి ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వ ఆర్థిక సహాయం పెంచే విధంగా కోరుతాం

### నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని ఆదివాసి గుడేలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తా

**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** ఆదివాసిసంస్కృతి, సాంప్రదాయాలు, జీవన విధానం, ఐక్యత, మానవ సంబంధాల పెరుగుదలకు దండారి ఉత్సవాలు సహకరిస్తున్నారని చారిత్రక వారసత్వాన్ని ప్రస్తుత ఆదివాసి సమాజానికి అందిస్తున్నటువంటి ఈ పండుగకు ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడేగజేందర్ తెలిపారు.పట్నాపూర్(మేడిగూడ) గ్రామస్తుల ఆహ్వానం మేరకు దండారి ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం ఇన్చార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ ఆదివాసి గుడేలా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తూ విద్యా వైద్యం-ఆరోగ్య రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని, ప్రతి ఆదివాసి గూడెంలో కమ్యూనిటీ షెడ్డు ఉండే విధంగా, రాయి సెంటర్లకు శాశ్వత బిల్డింగులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్చార్జ్ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని ప్రకటించారు.గ్రామస్తులు ఆదివాసి సంప్రదాయాల ప్రకారం ఆహ్వానించి శాలువాతో సన్మానించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, మాజీ ఎంపిటిసి కురుమ మహేందర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్, భోజన్న, ఎండి అబ్రహార్, ఆడే మోహన్, రహీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు

# నూతన కమిటీ ఎన్నిక

**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్టర్ సంఖ్య 57 య 2024)ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గుంజాల బాస్కర్ రెడ్డి అధ్వర్యంలో శుక్రవారం రోజు సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమ కారులు ఎదుర్కొనే పలు సమస్యలు చర్చించిన పిమ్మట బజార్ హత్నూర్ మండల కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కమిటీకి పార్టీలకు సంబంధం లేదని పార్టీలకు అతీతంగా పని చేయాలని తెలంగాణ కోసం 2014 కు ముందు అన్ని పార్టీ ల పాల్గొన్నారు అని వివరించారు.తెలంగాణ ఉద్యమకారుల అసోసియేషన్ బజార్ హత్నూర్ మండల అధ్యక్షులుగా బొడ్డు శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా చిలుకూరి భూమయ్య, చందాపురే అంకుష్లు,ప్రధాన కార్యదర్శిగా మునేశ్వర్ నారాయణ,సాధారణ కార్యదర్శులుగా నిస్తే కానా సింగ్,మడిగేరమణలు,సంయుక్త కార్యదర్శులుగా చట్ల ఉత్తం,బుద్ధికొండ ధర్మయ్య,గజ్జెల అడెల్లు,లు, కోశాధికారి కారిగా యాల్ల లింగారెడ్డి,కార్యవర్గ సభ్యులుగా ఛత్రపతి, కాశీనాథ్, సొంటకే చంద్రకాంత్,ఆరెల్లి ఆనంద్, బి. నర్సయ్య లు, సలహా సభ్యులుగా పద్వాల్ రాజు, చట్ల జగదీశ్వర్,పెందూర్ దేవురావ్, తాండ్ర పోతన్నలను ఎన్నుకొన్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గుంజాల భాస్కర్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తూ ప్రకటించారు.మిగిలిన వారు సభ్యులుగా ఉంటారని తెలిపారు.అనంతరం కొత్త కమిటీ వారికి శాలువా కప్పి సన్మానం చేసి అభినందనలు తెలిపారు.





# నవంబర్ 24వ తేదీన కాపు వన మహా సమారాధన

పిఠాపురం, అక్టోబర్ 26 (డైలీ రిపోర్ట్) : పిఠాపురం నియోజకవర్గం శ్రీసూర్యరాయ విద్యానంద గ్రంధాలయ ఆవరణలో ఉన్న చెలికాని భావనరావు సభాసదన్ లో కాపు ఐక్య వేదిక సభ్యులు శనివారం సాయంత్రం సమావేశం అయ్యారు. కాపు వన సమారాధన భోజనాలు ఏర్పాటు పై చర్చించారు. ఈ సందర్భంగా కాపు ఐక్య వేదిక అధ్యక్షుడు బుర్రా అనుబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చేసే విధంగానే ఈ సంవత్సరం కూడా కాపు వన భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెల నవంబర్ 24వ తేదిన ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి సహకరిస్తున్న కాపు అక్కా, చెల్లెళ్లకు, అన్నదమ్ములకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అన్ని వసతులతో కూడిన వనమహాసమారాధన ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తిరిగి నవంబర్ 2వ తేదీ మరల సమావేశం ఏర్పాటు చేస్తామని, అలాగే రాజకీయాలకు అతీతంగా అందరూ రావాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు. కాపు వన మహా సమారాధన కార్యక్రమం కార్యచరణ వివరాలు త్వరలో వెల్లడిస్తావని అన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాది కృష్ణమాధవరావు, బొజ్జా మాణిక్యాలరావు (అయిలు), కొండేపూడి శంకరరావు, దేవరపల్లి చినబాబు, పట్టణ కాపు సోదరులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రేస్ కాన్సర్ వాలంటీర్ రన్ 2024 విజేతలుగా ప్రభుకుమార్ ఎరవెల్లి జగన్





**హైదరాబాద్ :డైలీ రిపోర్ట్ అక్టోబర్ 26:** ఈ రోజు గ్రేస్ కాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన గ్రేస్ కాన్సర్ వాలంటీర్ రన్ 2024 పోటీలో ప్రథమ, ద్వితీయ విజేతలుగా తెలంగాణ హై కోర్ట్ లాయర్ ప్రభు కుమార్, జేఎన్టీయుహెచ్ విద్యార్థి నేత ఎరవెల్లి జగన్ లు నిలిచారు. ప్రపంచ వ్యాప్తంగా గ్రేస్ కాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.చిన్నబాబు సుంకవల్లి మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు తొలగిస్తూ, ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకునేలా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నామని, కరోనా సమయంలో మెడికల్ కిట్స్ పంపిణి చేశామని గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరు క్యాన్సర్ మహమ్మారి ని అరికట్టెందుకు మాతో కలసి రావాలని ప్రజలకి పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం నిర్వహించిన గ్రేస్ క్యాన్సర్ రన్ రేస్ లో హై కోర్ట్ లాయర్ ప్రభుకుమార్, జెన్టీయూహెచ్ విద్యార్థి నేత ఎరవెల్లి జగన్ లు విజేతలుగా నిలిచారు.వీరికి గ్రేస్ కాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్.సుంకవల్లి చిన్నబాబు, ఫౌండేషన్ CEO డాక్టర్ ప్రమీల బహుమతులు అందించగా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సభ్యులు మరియు రన్నర్స్ అభినందించారు.

# మహికో వారి బాహుబలి పత్తి క్షేత్ర స్థాయి ప్రదర్శన ...




**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో :** మహీకో కంపెనీ కి చెందిన బాహుబలి అనే పత్తి రకం యొక్క క్షేత్ర స్థాయి ప్రదర్శన బోథ్ మండలం లోని కౌట బి గ్రామానికి చెందిన రైతు %+%. రమణ వ్యవసాయ క్షేత్రం లో జరిగింది. ఈ కార్యక్రమానికి రైతులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహికొ కంపెనీ రీజినల్ మేనేజర్ రవీందర్ గారు మరియు టెర్రిటరీ మేనేజర్లు వినోద్, హేమంత్ మరియు శ్రీకాంత్ లు పాల్గొన్నారు. రవీందర్ గారు మాట్లాడుతూ మహీకో కంపెనీ లో ప్రస్థుత వాతావరణ పరిస్థితుల్ని తట్టుకొని నిలబడే రకాలున్నాయి అని, అలాగే బాహుబలి అనే పత్తి రకం రసం పీల్చే పురుగులని తట్టుకొని నిలబడుతుంది మరియు మంచి దిగుబడి ఇస్తుంది అని తెలిపారు. రైతులు ఈ బాహుబలి రకాన్ని తమ చేనులో వేసుకొని మంచి దిగుబడులు పొందాలని ఆశించారు.

# డ్యూటీలో ఉన్న ఉద్యోగులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి




శంకర్పల్లి అక్టోబర్ 26:(డైలీ రిపోర్ట్): డ్యూటీలో ఉన్న ఉద్యోగులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండని వార్డు ఆఫీసర్లు ప్రభుత్వాన్ని కోరారు. వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న మామిండ్ల జయరాం పై 25వ తేదీ శుక్రవారం స్థానిక చైర్ పర్సన్ భర్త పొగాకు విశ్వేశ్వర్ దాడి చేశారు. వార్డు ఆఫీసర్ పై దాడి చేసిన చైర్ పర్సన్ భర్త పై చర్యలు తీసుకోవాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707